**భారతీయ జనతా పార్టీ - తెలంగాణ**
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

తేది: 13.08.2018

# పత్రికా ప్రకటన

బీసీ కమిషన్ కు రాజ్యాంగబద్ధత; ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పటిష్టం చేయడం పట్ల నాగర్ కర్నూల్‌లో శ్రీ నరేంద్రమోడీ గారిని అభినందించడానికి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన అభినందన సభలో భాగంగా నాగర్ కర్నూల్ నిర్వహించిన సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా॥ కె.లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ... నాగర్ కర్నూల్ నూతన ఒరవడిని సృష్టించి ఆగస్టు 17 నుంచి ఆగస్టు 26 వరకు సామాజిక వారోత్సవాల పేరుమీద దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాలు దళితులు, బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకురావడానికి కార్యక్రమాలను చేపడుతున్నాం. రైతు బాంధవుడిగా కీర్తించబడుతున్న శ్రీ నరేంద్రమోడీ గారు వివిధ వర్గాల విశ్వాసం కల్పించడానికి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని, వారికి మహిళలు, యువత, వివిధ వర్గాలలోని సమాజం బ్రహ్మరథం పడుతున్నారు. 70 సంవత్సరాల స్వతంత్ర చరిత్రలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రచించి వెనుకబడిన వర్గాలకు సామాజికంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగాలలో రాజకీయాలలో కల్పించినట్లు వివక్ష లేకుండా ఉండాలని రిజర్వేషన్లు కల్పించడం జరిగింది.

దేశవ్యాప్తంగా 5000 బీసీ కులాలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో 113 బీసీ కులాలు కొనసాగుతున్నాయి కుల వృత్తుల మీద ఆధారపడి జీవించే వర్గాలు ఆర్థికంగా చితికిపోతున్నారు. సామాజికంగా వెనుకబడ్డారు. వెలివేయబడ్డ వర్గాలు రాజకీయంగా సముచిత స్థానం కల్పించ లేకపోతున్నామని రాజ్యాంగం రాసేటప్పుడు అనేక అంశాలు చర్చకు వచ్చాయి. మహాత్మ జ్యోతిరావు పూలే అనేక అంశాలను చర్చకు తీసుకు వచ్చారు. వారి అంశాలను రాజ్యాంగంలో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ పొందుపరిచారు. బీసీల హక్కుల కోసం కమిషన్‌లు ఏర్పాటు చేశారు. వారి అభివృద్ధి-సంక్షేమం కోసం కమీషన్ సిఫారసులు అమలుచేసి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని అంబేద్కర్ గారు చెప్పిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అనేక కమిషన్లు వేసినా, వారి అభ్యున్నతి కోసం ఏమాత్రం చర్యలు తీసుకోలేదు. కాకా కలేల్కర్ మండల్ కమిషన్ అనేక సిఫార్సులు చేసినా, వాటన్నింటినీ కాంగ్రెస్ బుట్టదాఖలు చేసింది. కాంగ్రెస్ పార్టీ బీసీలను ఓటు బ్యాంకుగానే చూసింది తప్ప, వారి అభ్యున్నతికి పాటు పడలేదు. ఎస్సీలను అవమానపరిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. బీసీల అభ్యున్నతికోసం ఎన్ని కమిషన్లు వేసినా వాటి నివేదికలను పట్టించుకోలేదు. వి.పి.సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ నివేదిక ద్వారా బీసీలకు 27శాతం ఇవ్వాలని ఉన్నా, 9 శాతం మించి అమలు చేయలేదు బీసీలను ఏ విధంగా కాంగ్రెస్ పార్టీ అణిచివేసిందో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

బీసీలను మోసం కాంగ్రెస్ పార్టీ కాదా? అని రాహుల్ గాంధీని బిజెపి ప్రశ్నిస్తున్నది. నాలుగు సంవత్సరాలలో బిజెపి నేతృత్వంలో శ్రీ నరేంద్రమోడీ గారు బిసి, ఎస్సీ, ఎస్టీ, మహిళల కోసం రైతుల కోసం ఏం చేసిందో చెప్పడానికి బిజెపి సిద్ధంగా ఉంది. గత 70 సంవత్సరాలలో చేయలేని పనులను గత నాలుగు సంవత్సరాలలో చేశామని చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. గత 57 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, వారు మహిళలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీల కోసం ఏం చేశారో ప్రజలకు తెలుసు. ప్రజలు కాంగ్రెస్ మోసాన్ని గుర్తించారు. ఈ విషయంపై చర్చించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందా? అని బిజెపి సవాల్ చేస్తున్నది. బిజెపి చేస్తున్న అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీ సహించలేకపోతోంది, జీర్ణించుకోలేకపోతున్నది.

కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తున్నది. ఎస్సీ, ఎస్టీలకు వారు చేసిన మోసం ఈరోజు ప్రజలందరూ ఇస్తున్నారు. దళిత సమాజం గుడ్డిగా నమ్మి మోసపోవడం సిద్ధంగా లేదు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపిని గెలిపిస్తారు. కాంగ్రెస్ పార్టీని ఓడిస్తారు. కుట్రపూరితంగా కొన్ని కాంగ్రెస్‌తో కలిసి కొన్ని పక్షాలు బీజేపీపై విషం చిమ్మిన దళితులు నమ్మే స్థితిలో లేరు.

50 శాతం పైగా జనాభా ఉన్న బీసీ వర్గాలకు బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధత కల్పించిన చరిత్ర బీజేపీది. ఏ విధమైన ఉద్యమాలు లేకుండా ఒత్తిడి లేకుండా బీసీ సంక్షేమం కోసం కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించి నూతన ఒరవడి సృష్టించిన ఘనత శ్రీ మోడీదే. బీసీ సామాజికవర్గానికి చెందిన శ్రీ నరేంద్రమోడీ గారు దేశానికి ప్రధాని కావడం పట్ల బీసీ స్థితిగతులపై అవగాహన ఉండి వారి అభ్యున్నతికి పాటు పాటుపడుతున్నారు.

భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

లోక్‌సభలో సమర్థించి, రాజ్యసభలో మోకాలడ్డిందని, దీన్ని బీసీ సమాజం క్షమించదు. ఈ పాపాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి బీసీ సమాజం ఏకం కావాలని, ముందుకు రావాలని కోరుతున్నాం. బిజెపి మరోసారి లోక్‌సభలో ప్రవేశపెట్టడంతో, కాంగ్రెస్ పార్టీ గత్యంతరం లేని పరిస్థితుల్లో, బిసి సమాజం నుండి వచ్చిన ఒత్తిడితో మద్దతిచ్చి రాజ్యసభలో ఏకాభిప్రాయంతో బిల్లును ఆమోదించడం జరిగింది. ఇది శ్రీ నరేంద్రమోడీ గారి గొప్పతనం. సామాజిక స్థితిగతులు ఏ విధంగా ఉండాలి వారికి ఏ విధంగా న్యాయం జరగాలని దానికి కమిషన్ ద్వారా వారికి హక్కులు వస్తాయి బీసీ వర్గీకరణకు జాతీయస్థాయిలో చర్యలు చేపడుతున్న చరిత్ర శ్రీ నరేంద్రమోడీ గారిది.

టిఆర్ఎస్ పార్టీలో గాని కాంగ్రెస్‌లో గాని, టిడిపిలో గాని, వారికి సంబంధించిన కుటుంబ సభ్యులు మాత్రమే పార్టీ అధ్యక్షులు కాగలుగుతారు. కానీ బీజేపీలో ఎవరైనా అధ్యక్షులు కలిగే అవకాశం ఉంది. ఒక దళితున్ని గాని, ఒక బలహీన వర్గానికి చెందిన వ్యక్తిని గాని మిగతా పార్టీలు చేసే అవకాశం ఉందా? టిఆర్ఎస్ లో బిసి,ఎస్సి,ఎస్టిని కానీ ముఖ్యమంత్రిని కానీ, పార్టీ అధ్యక్షున్ని కానీ చేయగలదా? దళిత సామాజిక వర్గానికి చెందిన శ్రీ రాంనాథ్ కోవింద్ గారిని, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన డా. అబ్దుల్ కలాం గారిని శ్రీ రాష్ట్రపతిని బిసి సామాజిక వర్గానికి చెందిన శ్రీ నరేంద్రమోడీ గారిని ప్రధానమంత్రిని, మహిళను రక్షణ శాఖా మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్‌ను,విదేశీ వ్యవహారాల శాఖా మంత్రిగ్రా శ్రీమతి సుష్మా స్వరాజ్‌ను చేసిన ఘనత బిజెపిది. కాని చంద్రబాబు నాయుడు, రాహుల్ గాంధీ, ఎంతమంది ఉన్నా ప్రధాని నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న విధానం పట్ల దేశ ప్రజలందరూ మోడీ వైపు ఉన్నారు. అవినీతిపరులంతా ఒక్కటైనాసరే నరేంద్రమోడీ గారు 2019లో తన విధానాలు, పనితీరుతో తిరిగి అధికారం చేపట్టడం ఖాయం.

ఉద్యమాల ద్వారా, పోరాటాల ద్వారా, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఈరోజు నలుగురు పాలైంది. వారే తెలంగాణ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే వాగ్దానాలను నెరవేర్చలేని టిఆర్ఎస్ ప్రభుత్వంపై ఈనెల 17 నుంచి "మాట తప్పిన రాష్ట్రప్రభుత్వం- మార్పు కోసం బీజేపీ" అనే నినాదంతో పల్లె పల్లెకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేస్తాం.

2019 ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వండి. ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికల్లో మిగతా వారికి అవకాశమిచ్చారు. వారు అవకాశవాద రాజకీయాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో కాకుండా వారి స్వార్థం కోసం పరిపాలన సాగించారు. అన్ని రాజకీయ పార్టీలు పాముకు పాలు పోసి పెంచినట్లుగా మతోన్మాద ఎంఐఎం పార్టీని పెంచి పోషించాయి. రాబోయే ఎన్నికల్లో బిజెపికి రాష్ట్ర ప్రజలు మద్దతు ఇవ్వడం ఖాయం. మతోన్మాద ఎంఐఎం పార్టీని మట్టికరిపించి సమాధి కట్టగలిగే శక్తి భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉంది. 2019 ఎన్నికలలో కాంగ్రెస్, టిడిపి, టిఆర్ఎస్ పార్టీలకు ఓటువేస్తే అది పరోక్షంగా మతోన్మాద మజ్లిస్‌కు ఓటు వేసినట్లే. మతోన్మాద మజ్లిస్ ఎజెండాను అమలు చేస్తున్న ఈ పార్టీలను మట్టి కరిపించాలని కోరుతున్నాం. బీజేపీతో కదలిరండి. బిజెపికి మద్దతివ్వండి. అవకాశవాద రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, టిఆర్ఎస్, టిడిపిలను మట్టి కరిపిద్దాం.

ఈ సభలో '108 సిబ్బంది' బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ గారిని కలవడం జరిగింది.

**కార్యాలయ కార్యదర్శి**